సంజయ్ మృతిపై సమగ్ర విచారణ చేపట్టాలి

సంజయ్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న సీపీఐ (ఎంఎల్ మాస్‌లైన్) నాయకులు

ఖమ్మం రూరల్, జనవరి 16: మండలంలోని రాజీవ్ గృహకల్ప ఏరియాలో అదృశ్యమై మృతి చెందిన సంజయ్‌మృతిపై సమగ్ర న్యాయ విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని సీపీఐ (ఎంల్ మాస్‌లైన్) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆవుల అశోక్, బందెల వెంకయ్య డిమాండ్ చేశారు. గురువారం రాజీవ్ గృహకల్పలోని మృతుడి ఇంటికి వెళ్లి సంజయ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాలువకట్ట ఏరియాలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని, గంజాయి,మద్యం తదితల మత్తు పానీయాలు తీసుకునేందుకు చిరునామ అయిందన్నారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా పెట్రోలింగ్ పెంచి, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. సంజయ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు మలీదు నాగేశ్వరరావు, టీ ఝాన్సీ, కే శ్రీను, శోభ, జాస్మిన్, శారద, రామారావు, పుల్లారావు, యాకూబ్, నాగేశ్వరరావు తదితరులున్నారు.

'సృజనాత్మకత వెలికితీతకు తెలుగు ఫోరం కృషి'

మంత్రిప్రగడ శ్రీనివాసరావును సన్మానిస్తున్న నిర్వాహకులు

రఘునాథపాలెం, జనవరి 16: పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు తెలుగు ఫోరం చేస్తున్న కృషి అభినందనీయమని ప్రముఖ కవి ప్రసేన్ పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా తెలుగు ఫోరం ఆధ్వర్యంలో నగరంలోని రిక్కాబజార్ హైస్కూల్లో గురువారం కవి సమ్మేళనాన్ని నిర్వహించారు. న్యాయనిర్ణేతగా ప్రసేన్ వ్యవహరించారు. 'సమకాలీన సామాజిక పరిస్థితులు' అనే అంశంపై జరిగిన కార్యక్రమంలో భాగంగా 10 మంది కవులు పాల్గొని తమ కవితలను చదివి వినిపించారు. అనంతరం విజేతలను సన్మానించారు. బాల సాహిత్య వేదిక కన్వీనర్ కోండ్రు బ్రహ్మం, తెలుగు ఫోరం గౌరవ సలహాదారుడు వెంకటయ్య, కవులు ఇబ్రహీం, నిర్మణ్, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

సత్తుపల్లిటౌన్, జనవరి 16: మండలంలోని కిష్టారం జడ్పీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వవిద్యార్థులు 1999-2000 బ్యాచ్ విద్యార్థులు గగురువారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమర వేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఒకరినొకరు తమ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అప్పటి గురువులను సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు సలీం, అనంతాచార్యులు, శ్రీనివాస్, పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

పత్తియార్డును సందర్శించిన మాజీ చైర్‌పర్సన్

ఘటనా స్థలాన్ని పరిశీలించి వ్యాపారులతో మట్లాడుతున్న శ్వేత

ఖమ్మం వ్యవసాయం, జనవరి 16: ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లోని పత్తియార్డును ఏఎంసీ మాజీ మార్కెట్ దోరేపల్లి శ్వేత గురువారం సందర్శించారు. బుధవారం రాత్రి పత్తియార్డులో జరిగిన అగ్నిప్రమాదం గురించి తెలుసుకున్న ఆమె.. గురువారం ఉదయమే ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అందుబాటులో ఉన్న వ్యాపారులు, అధికారులతో మాట్లాడారు. ప్రమాదం జరిగిన తీరు, వాటిల్లిన నష్టం, ప్రమాదానికి గల కారణాలు వంటి అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ప్రమాదంతో నష్టపోయిన వ్యాపారులను ఆదుకోవాలని, మరోమారు ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్తకసంఘం వ్యాపారులు జీవై నరేశ్, మన్నెం కృష్ణ, మార్కెట్ చైర్మన్ హన్మంతరావు, వైస్ చైర్మన్ తల్లాడ రమేశ్, సెక్రటరీ ప్రవీణ్‌కుమార్, గ్రేడ్ టూ అధికారి సృజన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హిందూ శ్మశానవాటికకు సర్వే చేసిన అధికారులు

మధిర, జనవరి 16: పట్టణంలోని శివాలయం సమీపంలో హిందూ శ్మశానవాటికను ఆక్రమణకు గురైందని ఇటీవల జరిగిన మున్సిపల్ సమావేశంలో కౌన్సిలర్లు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై సర్వే చేపట్టి స్మశానవాటిక స్థలానికి హద్దులు ఏర్పాటు చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మొండితోక లత అధికారులను ఆదేశించారు. వారి ఆదేశాల మేరకు గురువారం శ్మశానవాటికను సర్వేయర్ వెంకట్రావు, సంబంధించి అధికారులు సర్వే చేశారు. రికార్డుల ప్రకారం 10 ఎకరాల 20 కుంటలు స్థలం ఉన్నప్పటికీ ఆ స్థలం ఆక్రమణకు గురైందని, ఆక్రమణకు గురైన స్థలాన్ని అధికారులు సర్వే చేపట్టారు. సర్వేలో తహసీల్దార్ రాంబాబు, మున్సిపల్ కమిషనర్ సంపత్‌కుమార్, సర్వే అధికారులు పాల్గొన్నారు.

యూరియా కొరత లేకుండా ఫ్రీ మార్కెట్ చేయాలి

వైరాటౌన్, జనవరి 16: రాష్ట్రంలో యూరియా కొరత లేకుండా ఫ్రీ మార్కెట్ చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. గురువారం వైరా మండలం పూసలపాడులో రైతు సమస్యలపై ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాగుకు అవసరమైన ఎరువులు రైతులకు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. బాణాల శ్రీనివాసరావు, తోట నాగేశ్వరరావు, ద్రోణాదుల నాగేశ్వరరావు, గాలి అరుణకుమారి, వడ్లమూడి మధు, గాలి శివ, ప్రేమసాగర్, రాధ పాల్గొన్నారు.

మద్దులపల్లి యునిట్‌గా సొసైటీని ఏర్పాటు చేయాలి

ఖమ్మం రూరల్, జనవరి 16: మండలంలోని మద్దులపల్లి గ్రామంలో మద్దులపల్లి యునిట్‌గా పరిగణలోకి తీసుకొని సొసైటీని ఏర్పాటు చేయాలని నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఖమ్మం నగరంలోని జిల్లా సహకరా అధికారి కార్యాలయంలో డీసీవో గంగాధర్‌ను కలిసి నూతన సొసైటీ ఏర్పాటుకు సంబంధించి వినతి పత్రాన్ని అందజేశారు. టేకులపల్లిలోని ఆంధ్రాబ్యాంక్ కర్షక సేవా సహకార సంఘం పరిధిలో ఉన్న గ్రామాలను తొలగించి నూతనంగా మద్దులపల్లి సొసైటీ ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆంధ్రాబ్యాంక్ సొసైటీ డైరెక్టర్ రావెళ్ల కిషన్, తమ్మినేని నవీన్, ఏటుకూరి సుధాకర్, వేగినాటి రంగారావు, గురునారాయణ, అంజయ్య పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

ఈవీఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘా ఉండాలి

నెలవారీ ఈవీఎం గోడౌన్ తనిఖీలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం: ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేస్తున్న కలెక్టర్, పెనుబల్లి: టైలరింగ్ షాపును ప్రారంభిస్తున్న కలెక్టర్

ఖమ్మం, జనవరి 16: ఈవీఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘాతో భద్రతా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సూచించారు. నెలవారీ తనిఖీలో భాగంగా కలెక్టరేట్ ఆవరణలోని ఈవీఎం గోడౌన్‌ను గురువారం ఆయన పరిశీలించారు. గోడౌన్ సీళ్లను నిశితంగా గమనించారు. అగ్నిమాపక సరికరాలు, సీసీ కెమెరాలను పరిశీలించారు. అవి పనిచేస్తున్నాయో లేదో అనే అంశం గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. గోడౌన్ వద్ద భద్రతా సిబ్బంది షిఫ్టుల వారీగా నిర్వహిస్తున్న విధుల గురించి తెలుసుకున్నారు. భద్రతా లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ సీహెచ్ స్వామి, ఎన్నికల డీటీ అన్సారీ, అధికారులు పాల్గొన్నారు.

ఇందిరా మహిళా శక్తి ద్వారా రుణాలు: కలెక్టర్

పెనుబల్లి, జనవరి 16: మహిళలకు లబ్ధి చేకూరేలా ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి ద్వారా రుణాలు మంజూరు చేస్తుందని, రుణాలు పొందిన మహిళలు వ్యాపారాలు ప్రారంభించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ సూచించారు. గురువారం ఆయన మండలంలో పర్యటించి ఇందిరా మహిళా శక్తి ద్వారా రుణాలు పొంది ఏర్పాటు చేసుకున్న కుటీర పరిశ్రమలను ప్రారంభించారు. మండలంలో నాలుగు టైలరింగ్ షాపులు, ఓ బ్యూటీపార్లర్, రెడిమెడ్‌షాపు, ఫొటో స్టూడియోను మహిళా లబ్ధిదారులతో కలిసి ప్రారంభించారు. మహిళలను వ్యాపార లాభనష్టాల గురించి అడిగి తెలుసుకున్నారు. మహిళా శక్తి యూనిట్‌లో గ్రౌండింగ్‌తో పాటు అవి విజయవంతంగా నడిచేందుకు అవసరమైన సహాయ సహకారాలు చేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. దీని కోసం మహిళలకు వ్యాపార ధృక్పథం, అధికంగా లాభాలు ఎక్కడి నుంచి రాబట్టాలనే ఆలోచన రావాలని సూచించారు. కార్యక్రమంలో కల్లూరు ఆర్డీఓ రాజేందర్, అదనపు డీఆర్‌డీవో నూరుద్దీన్, తహసీల్దార్ గంటా ప్రతాప్, ఎంపీడీవో అన్నపూర్ణ, మహిళా లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సిబ్బంది అందుబాటులో ఉండాలి

సిబ్బందితో మాట్లాడుతున్న రామారావు

ముదిగొండ, జనవరి16: గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో సిబ్బంది అందుబాటులో ఉండాలని ఎన్సీడీ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ రామారావు అన్నారు. ముదిగొండలోని పీహెచ్‌సీ, మండలంలోని మాధాపురంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ని ఆయన గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్పత్రులు లేని చోట ఏర్పాటుచేసిన సెంటర్లలో సిబ్బంది అందుబాటులో ఉండాలని, అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ప్రతి శుక్రవారం గర్భిణులకు యోగా ప్రాక్టీస్ చేయించాలని అన్నారు. అనంతరం ఫార్మసీ, ల్యాబ్, వ్యాక్సిన్ రూంలు, రికార్డులు పరిశీలించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మలేరియా అధికారి వెంకట రమణ, వైద్యాధికారి అరుణాదేవి, సిబ్బంది రామారావు, రాణి, కుమారి, సత్యవతి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు

- రూ.100 కోట్లతో ఖమ్మం ఏఎంసీ ఆధునీకరణకు ప్రణాళికలు
- బూడిదైన ఏఎంసీ పత్తియార్డును పరిశీలనలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

మీడియాతో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల, పక్కన కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, సీపీ సునీల్‌దత్

ఖమ్మం వ్యవసాయం, జనవరి 16: ఖమ్మం ఏఎంసీలో అగ్ని ప్రమాదాలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లోని పత్తియార్డులో బుధవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాద ప్రదేశాన్ని, కాలిపోయి బూడిదైన పత్తిని కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, సీపీ సునీల్‌దత్‌లతో కలిసి గురువారం మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదం దురదృష్టకరమని అన్నారు. ఈ ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియలేదని, ప్రస్తుతం పోలీసుల విచారణలో ఉందని అన్నారు. మార్కెట్‌లో ఉన్న భద్రత ఏర్పాట్లను పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వానికి నివేదిక అందిచాల్సిందిగా అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మార్కెట్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు రూ.100 కోట్లతో ఆధునీకరణ పనులు ప్రారంభిస్తామని, త్వరలోనే ఆ పనులకు శంకుస్థాపన చేస్తామని అన్నారు. అదనపు కలెక్టర్ శ్రీజ, కేఎంసీ మేయర్ నీరజ, కమిషనర్ అభిషేక్, డీఎంవో అలీమ్, ఏఎంసీ చైర్మన్ హన్మంతరావు, వైస్ చైర్మన్ రమేశ్, మార్కెట్ సెక్రటరీ ప్రవీణ్‌కుమార్, కార్పొరేటర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

పత్తిమార్కెట్‌ను పరిశీలించిన సీపీఎం నాయకులు

ఖమ్మంలో బుధవారం రాత్రి అగ్నిప్రమాదం జరిగిన పత్తిమార్కెట్‌ను సీపీఎం నాయకులు గురువారం పరిశీలించారు. బాధిత పత్తి ఖరీదుదారులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. బాధితులకు వెంటనే ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఆ పార్టీ నాయకులు ఎర్రా శ్రీకాంత్, విక్రమ్, ఎర్రా గోపి, ఎల్లంపల్లి వెంకట్రావ్, బండారు యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

నియమాలు పాటించండి.. ప్రమాదాలు నివారించండి

వాహనదారులతో మాట్లాడుతున్న ఎస్సై అనంతరాములు

ముదిగొండ, జనవరి16: నియమాలు పాటించి రోడ్డు ప్రమాదాలు నివారించాలని ఎస్సై అనంతరాములు అన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా ముదిగొండలోని బస్టాండ్ సెంటర్‌లో గురువారం వాహనదారులకు అవగాహన కల్పించారు. బయటకు వచ్చిన మనిషి కోసం కుటుంబ సభ్యులు ఎదురు చూస్తారనే విషయం గుర్తుంచుకోవాలని అన్నారు. ప్రమాదాల్లో పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లు నడిపే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని కోరారు. మద్యం తాగి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపవద్దని అన్నారు. కార్యక్రమంలో సిబ్బంది సూర్యనారయణ, అబ్దుల్, లక్ష్మణ్, గోపి, రాజు, చిన్నా, తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

బహుమతులు అందజేస్తున్న ఐద్వా నాయకురాళ్లు

వైరాటౌన్, జనవరి16: మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఐద్వా జిల్లా నాయకులు గుడిమెట్ల రజిత, బొంతు సమత, కంసాని మల్లికాంబ, చింతనిప్పు సులోచన అన్నారు. ఐద్వా ఆధ్వర్యంలో వైరా మున్సిపాలిటీలోని లాలాపురంలో ముగ్గుల పోటీలు, ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. నామ విజయ, నామ అనురాధ, నామ గీత, పాటి అనూష, సంక్రాంతి జ్యోతి, సంక్రాంతి సత్యశ్రీ, శైలజ, జ్యోతి, సరస్వతి, లక్ష్మి, సరోజిని, లలితాబాయి పాల్గొన్నారు.

భూములను పరిశీలించిన అధికారులు

వెంచర్లను పరిశీలిస్తున్న అధికారులు

బోనకల్లు, జనవరి16: మండలంలో రియల్‌ఎస్టేట్ వ్యాపారులు రైతుల వద్ద నుంచి భూములు కొని వాటిని వెంచర్లులో ఇళ్ల ప్లాట్లను చేశారు. వీటికి ఎటువంటి లే అవుట్ లేకపోవడంతో రైతు భూమిగానే ఉన్న విషయాన్ని గుర్తించారు. మండలంలో రావినూతల గ్రామంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్లాట్లుగా చేసిన వెంచర్లను తహసీల్దార్ అని శెట్టి పున్నంచందర్ గురువారం రికార్డులు ఆధారంగా పరిశీలించారు. ఈ భూములు రైతుభరోసా పొందటానికి అవకాశం లేకుండా ముందుగానే ప్రభుత్వ ఆదేశాల మేరకు గుర్తిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ లక్ష్మణ్, పంచాయతీ కార్యదర్శి, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బీమా పథకాలు తీసుకోండి

రూ.2 లక్షల బాండును అందజేస్తున్న బ్యాంకు మేనేజర్ మున్నా

తిరుమలాయపాలెం, జనవరి 16: బ్యాంక్ ఖాతాదారులు ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలను తీసుకుని కుటుంబాలకు ధీమా కల్పించాలని సుబ్లేడు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ షేక్ మున్నా అన్నారు. గురువారం మండలంలోని రఘునాథపాలేం గ్రామానికి చెందిన అంగడి నాగమణి ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకం కింద ఏడాదికి రూ.436 బీమా పథకం తీసుకుంది. ఆమె ఇటీవల అనారోగ్యంతో మృతిచెందటంతో ఆమె కుమారుడు కార్తిక్‌కు రూ.2లక్షల బీమా చెక్కు బాండును గురువారం అందజేశారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, సీసీలు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందాలి

మధిర: సర్వేను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ శ్రీజ, పెనుబల్లి: సర్వేను పరిశీలిస్తున్న ఆర్డీవో రాజేందర్, తిరుమలాయపాలెం: భూములను పరిశీలిస్తున్న అధికారులు

మధిర (చింతకాని), జనవరి16: ఈ నెల 26 నుంచి అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందాలని, సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని అడిషనల్ కలెక్టర్ డాక్టర్ శ్రీజ అన్నారు. గురువారం చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే, రేషన్‌కార్డు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సర్వే తీరును ఆమె పరిశీలించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను అనుగుణంగా లబ్ధిదారులను గుర్తించాలన్నారు. ఈ నెల 20 నుంచి గ్రామసభల నిర్వహణకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ కూరపాటి అనంతరాజు, పంచాయతీ కార్యదర్శి శేఖర్, ఏఈవోలు, గ్రామ పంచాయతీ, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

సర్వేను తనిఖీ చేసిన ఆర్డీవో

పెనుబల్లి, జనవరి 16: కల్లూరు మండలంలో అధికారులు చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను కల్లూరు ఆర్డీవో రాజేందర్ గురువారం పరిశీలించారు. బత్తులపల్లి పల్లిలో జరుగుతున్న సర్వే నేపథ్యంలో పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తిరుమలాయపాలెంలో..

తిరుమలాయపాలెం, జనవరి 16: ఈ నెల 26వ తేదీ నుంచి ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల మంజూరీకి లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు గురువారం మండల వ్యాప్తంగా అధికారులు సర్వే ప్రారంభించారు. తహసీల్దారు రామకృష్ణ, ఎంపీడీవో సీలార్, ఏవో సీతారామరెడ్డి బీరోలు, పాతర్లపాడు, కొక్కెరేణి, తిరుమలాయపాలెంలో సర్వేచేశారు. లబ్ధిదారుల ఎంపికలో భాగంగా సాగుకు యోగ్యం కాని భూములను గుర్తించారు.

మైనార్టీ గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఖమ్మం, జనవరి 16: తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లాలోని ఏడు మైనారిటీ గురుకుల పాఠశాలలు, కళాశాలలో చేరేందుకు ఆసక్తి, అర్హత గల విద్యార్థులు దరఖాస్తు సమర్పించాలని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి కస్తాల సత్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్ల ప్రక్రియ ఈ నెల 18 నుంచి ప్రారంభమై ఫిబ్రవరి 28న ముగుస్తుందని అన్నారు. 5, 6, 7, 8 తరగతుల్లోనూ, ఇంటర్‌లోనూ ప్రవేశాల కోసం అర్హులైన విద్యార్థులు www.tmreistelangana. cgg.gov.in అనే వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇందులో 75 శాతం సీట్లు మైనార్టీ విద్యార్థులకు, 25 శాతం సీట్లు మైనార్టీయేతర విద్యార్థులకు కేటాయించనున్నట్లు వివరించారు.

ఉద్యమాలే రైతులకు ఊపిరి..

కొణిజర్ల, జనవరి 16: రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారానికి ఉద్యమాలే ఊపిరిగా రైతులు పక్షాన నిలబడతాయని రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షుడు భాగం హేమంతరావు అన్నారు. గురువారం తనికెళ్ల గ్రామశాఖ జరిగిన మహాసభలో ఆయన మాట్లాడారు. మోదీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్ శుక్తులకు ధారాదత్వం చేస్తూ వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసేందుకు కుట్ర చేస్తున్నారన్నారు. అనంతరం తనికెళ్ల గ్రామశాఖను ఎన్నుకున్నారు. దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు, యాసా వెంకటేశ్వర్లు, తండ్రు సోమయ్య, గడల భాస్కర్‌గోపాలరావు, పెద్దమ్మల రత్తయ్య, లకావత్ రాములు, భాష, నాగరాజు పాల్గొన్నారు.

జిల్లాలో యూరియా కొరత లేదు

మధిర (చింతకాని), జనవరి 16: జిల్లాలో యూరియా పుష్కలంగా ఉందని, ఎలాంటి కొరత లేదని జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య అన్నారు. గురువారం చింతకాని సహకార సంఘంలో యూరియా నిల్వలను ఆయన తనిఖీ చేశారు. రైతులు మార్క్‌ఫెడ్ ద్వారా గడ్డలు కట్టిన యూరియా వస్తుందని ఆయన దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన డీఏవో మార్క్‌ఫెడ్ డీఎంకు ఫోన్ చేసి మంచి యూరియా పంపించాలని కోరారు. మండలంలో మరో నాలుగు సేల్ పాయింట్లు ఇవ్వాలని చింతకాని సీఈవో శ్రీనివాసరావు కోరగా ప్రతిపాదనలు పంపాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ అనంతరాజు, మండల వ్యవసాయాధికారి మానస, సీఈవో మారగాని శ్రీనివాసరావు, ఏఈవో తేజ, గిర్దావర్ జయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా డైరీ సభ్యత్వ నమోదు త్వరగా పూర్తి చేయాలి

మధిర (చింతకాని), జనవరి 16: మండలంలో ప్రతి మహిళకు ఇందిరాడైరీ సభ్యత్వ నమోదు పూర్తి చేయాలని డీఆర్‌డీవో సన్యాసయ్య సెర్ప్ సిబ్బందిని ఆదేశించారు. గురువారం చింతకాని మండల పరిషత్ కార్యాలయంలో సెర్ప్, ఈజీఎస్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బ్యాంకు లింకేజీ, స్త్రీశక్తి రుణాల లక్ష్యాలు, ఈజీఎస్ సిబ్బంది పశువులు, కోళ్లఫారం షెడ్‌ల లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. అనంతరం జగన్నాథపురంలో జరుగుతున్న ఇందిరా డెయిరీ బల్క్‌మిల్క్ చిల్లింగ్ పాయింట్ నిర్మాణ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాసరావు, సీసీలు, ఈజీఎస్ ఏపీవో కోటయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

మండలంలో పర్యటించిన మంత్రి తుమ్మల

పెనుబల్లి, జనవరి 16: కల్లూరు మండలంలోని పలుగ్రామాల్లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం పర్యటించారు. తొలుత లింగాల గ్రామంలో మట్టూరి భద్రయ్య, కట్టా పుల్లయ్య, ఎర్రబోయినపల్లి గ్రామంలో ఇటీవల మృతిచెందిన సాయిన్ని అప్పారావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం చంద్రుపట్ల గ్రామంలో వల్లభనేని భద్రయ్యను పరామర్శించారు. ఈ సందర్భంగా చంద్రుపట్ల, లింగాల, ఎర్రబోయినపల్లి గ్రామాల ప్రజలతో మాట్లాడారు. చంద్రుపట్ల హెల్త్‌సెంటర్‌ను చెన్నూరు పీహెచ్‌సీ నుంచి కల్లూరు పీహెచ్‌సీకు మారాలని, చంద్రుపట్ల స్కూల్‌కు అదనపు తరగతి గదులు కావాలని కోరారు. స్పందించిన తుమ్మల డీఎంహెచ్‌వోతో పాటు, డీఈవోకు ఫోన్ చేసి చంద్రుపట్ల హెల్త్‌సెంటర్‌ను కల్లూరు పీహెచ్‌సీకు మార్చాలని చెప్పారు. అదే విధంగా చంద్రుపట్ల స్కూల్‌కు అదనపు గదులు కేటాయించే విషయంపై ఎమ్మెల్యేతో చర్చించి అదనపు గదులు కేటాయించాలని తెలిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు పసుమర్తి చంద్రరావు, నాయకులు లక్కినేని కృష్ణ, ఏనుగు సత్యంబాబు, పోట్రు సత్యం, దిరిశాల నర్సింహారావు పాల్గొన్నారు.

ముగ్గుల విజేతలకు బహుమతులు

కారేపల్లి, జనవరి 16: మండలంలోని సా మ్యాతండాలో ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు గురువారం బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాలిక శ్రీను, బానోత్ బాలునాయక్ ధరావత్ కల్యాణ్, నగేశ్, రాంబాబు, వాంకుడోత్ మహేశ్, అజ్మీరా రవి, అశోక్,గాంధీ, నునావత్ నగేశ్, గుగులోతు రమేశ్, బహుమతి దాత వాంకుడోతు శివ పాల్గొన్నారు.

అధికారులతో